

# వనభోజనాలు

ఇలపావులూరి మురళీమోహనరావు

సాయంత్రం ఆరుగంటలకు ఆఫీసునుంచి తిరిగి రాగానే వెంకట్రావుకో శుభవార్త చెప్పింది సుందరి. గోమాయువు రక్షణ సమితి వారు కార్తీకమాసం సందర్భంగా వచ్చే ఆదివారం వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారని, తెలుగువారి ఆచారవ్యవహారాలు, సంప్రదాయాల పట్ల గౌరవం ఉన్నవారందరినీ సమీకరించి క్రమక్రమంగా కనుమరుగౌతున్న సత్సాంప్రదాయాలను నిలబెట్టాలనేది దాని సారాంశం.

''అబ్బో... ఈ వనభోజనాలనేవి చాలా కాస్ట్లీగా ఉంటాయి. నెలాఖర్లో ఇలాంటివి తట్టుకోలేం'' అన్నాడు వెంకట్రావు.

''మొదట్లో నేనూ అదే అనుకున్నా. కానీ ఇందాక ఆ సమితి వారిచ్చిన కరపత్రం చదివిన తరువాత నా అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి''.

''ఏం వుందేం దాన్లో?''

''డబ్బు మీద వారికే మాత్రం ఆసక్తి లేదుట. మనింటికి నలభై కిలోమీటర్ల దూరంలో నున్న యాదగిరి నరసింహ అభయారణ్యంలో ఏదో పూజా కార్యక్రమమట. అక్కడే ఆటపాటలు, వినోదాలు, విందులు, ట్రాన్స్‌పోర్ట్ ఉచితమట''.

''వ్వాట్? ట్రాన్స్‌పోర్ట్ ఉచితమా? ఆ వార భోజనంలో లాగేస్తారు''.

''సరిసరి... ఆ విషయం చెపితే మీకు బుర్ర తిరిగిపోతుంది. భోజనం కేవలం పది రూపాయలేనట''.

''ఆఁ... పది రూపాయలకు భోజనమా? కొంపదీసి ఇరానీ హోటల్లో పెట్టినట్లు నాలుగు మెతుకులు పెట్టి సాంబారు పోస్తారేమో?''

''అదే తొందరపాటంటే. ఈ మెనూ చూడండి. నాణ్యమైన నెల్లూరు బియ్యంతో అన్నం, ఒక పప్పు, గుత్తివంకాయ కూర, బెండకాయ వేపుడు, అరటికాయ కూర, మామిడికాయ పచ్చడి, గోంగూర పచ్చడి, కొత్తిమీర కారం, సాంబారు, రసం, మజ్జిగపులుసు, పులిహోర, పాయసం, దద్ధోజనం, వడియాలు, అప్పడాలు, కందిపొడి, తియ్యని పెరుగు, చివరగా కస్తూరి తాంబూలం..''

అది వినగానే వెంకట్రావు నోట్లోంచి లాలాజలం నయగారా జలపాతం దూకినట్లు దూకింది. ''ఇన్ని ఐటమ్స్‌తో భోజనం పది రూపాయలా?'' ఆశ్చర్యంగా అన్నాడు.

''మరో విషయం చెబితే మీకు మూర్ఛవస్తుంది''.

''వస్తే వచ్చింది చెప్పు''.

''కాఫీ అయితే ఎన్నిసార్లు తాగినా ఫ్రీ అట''.

గిర్రున తిరుగుతున్న కళ్లను కంట్రోల్ చేసుకుని ''ఇలా పెడితే వాళ్ళకేంటట లాభం?'' అన్నాడు వెంకట్రావు.

''అదే నేనూ అడిగాను. నానాటికీ కనుమరుగవుతున్న ఆర్ష సంప్రదాయాలను, సత్సంస్కృతులను, సదాచారాలను పరిరక్షించడానికి, భారతీయుల ఆచారవ్యవహారాలను ప్రపంచానికి చాటడానికి ఇలాటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇది చాలా పవిత్రమైన కార్యం. స్వార్థరహితం. దైవానుగ్రహం అన్నారు'' శంకరాభరణం శంకరశాస్త్రి లెవెల్లో ఉపన్యాసమిచ్చింది సుందరి.

ఆమె ధోరణి చూస్తుంటే దాదాపు వెళ్లడానికే నిర్ణయించుకుందని అర్థమైంది

వెంకట్రావుకు.

"ఈ వనభోజనాలు ఎప్పుడో మా చిన్నప్పుడు పల్లెల్లో చూశాం. సిటీకొచ్చిన తరువాత ఇలాంటివి ఎరగం. అప్పుడప్పుడు అక్కడక్కడ ఎవరైనా ఏర్పాటు చేసినా టిక్కెట్టు రెండు వందలకుపైగానే ఉంటున్నది. వీళ్ళు ఉచితంగా ఇంత సేవ చేస్తుంటే కాదనడం భావ్యంగా ఉండదు. వస్తామని చెప్పెయ్" అన్నాడు వెంకట్రావు నాలుక చప్పరిస్తూ.

వెంటనే గోమాయువు రక్షణ సమితి అధ్యక్షుడు కొంటెకోణంగిరావుకు ఫోన్ చేసి ఇద్దరు పిల్లలతో సహా నలుగురం వస్తున్నామని చెప్పేసింది సుందరి.

"ఆదివారం ఉదయం ఆరుగంటకల్లా ఆంజనేయస్వామి వారి ఆలయం దగ్గరుండాలట. దాదాపు ఆరువందల మంది బుక్ చేసుకున్నారట. వారే మనలను తీసుకెళ్తారట" చెప్పింది వెంకట్రావుకు.

ఆదివారం రానే వచ్చింది. కార్తీక మాసం చలిలో తెల్ల వారుఝామున నాలుగు గంటలకే నిద్రలేచి స్నానపానాదులు ముగించుకుని ఆరు గంటలకల్లా ఆంజనేయస్వామి ఆలయానికి చేరారు. అప్పటికే ఐదొందలమంది జనం వారధి కట్టడానికి సిద్ధమైన వానరసేనలా సిద్ధంగా ఉన్నారు.

కొంటె కోణంగిరావు చిన్న మైకును నోటిముందు పెట్టుకుని "సదాచారసంపన్నురా... భారతీయ సంస్కృతీ పరిరక్షకులారా...దైవభక్తులారా.. ఆప్తమిత్రులారా! వనభోజన కార్యక్రమానికి విచ్చేసిన మీ అందరికీ స్వాగతం. ఈనాటి మన వనభోజన యాదగిరి నరసింహ అభయారణ్యంలో ఏర్పాటు చేశాం. మనం వెంటనే బయలు దేరితే పది గంటలకల్లా వనం చేరుకోవచ్చు. మేము మీ ముందుంటాం. మీరు మా వెంట నడవండి" ప్రకటించాడు.

"ఆఁ... అంతదూరం నడిచా? ట్రాన్స్‌పోర్ట్ ఫ్రీ అన్నారుగా?" దిగ్భ్రాంతిగా అరిచాడు దిగంబరరావు అనే ఆయన.

"అవును ట్రాన్స్‌పోర్టు ఫ్రీయే. మా వెంటనడిచినందుకు మీరు నయాపైసా కూడా చెల్లించవలసిన అవసరం లేదు" అన్నాడు కోణంగిరావు.

"అంత దూరం ఈ పిల్లా పాపలతో ఎలా నడుస్తామండీ? బస్సులు ఏర్పాటు చెయ్యండి" అన్నాడు అర్జునరావు.

"అయ్యా ప్రయత్నిస్తాం. ఇప్పటికిప్పుడు బస్సులంటే ఎలా? కార్తీకమాసంలో నడక ఎంతో ప్రశస్తమైనది. పాదయాత్ర వలన శరీరంలోని సమస్త నరాల వ్యాధులు నశిస్తాయి. గాంధీ, వినోబా భావే వంటి మహనీయులు పాదయాత్రలు చేశారు. నిన్నగాక మొన్న రాజశేఖరరెడ్డి గారు పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి అయ్యారు" చెబుతున్నాడు కోణంగిరావు.

"బాబూ మాకెవరికీ ముఖ్యమంత్రులు కావాలని కోరిక లేదు. నడవడం మా వల్లయ్యే పనికాదు. బస్సు తెప్పించండి" దీనంగా అన్నాడు కుటుంబరావు.

"అలాగైతే సరే బస్సులో రావాలనుకుంటే మాత్రం రానూపోనూ మనిషికి రెండొందలు పెట్టి టిక్కెట్టు కొనుక్కోవాలి నడిచి వస్తే మాత్రం అక్కర్లేదు" చెప్పాడు కోణంగిరావు.

జనం గుసగుసలాడుకున్నారు. కాఫీ, భోజనాలకు పది రూపాయలే కాబట్టి కట్టేద్దాం అనుకున్నారు.

సెల్‌ఫోన్లో ఎవరితోనో మాట్లాడాడు కోణంగిరావు. "అమ్మలారా అయ్యలారా పది బస్సులొస్తున్నాయి. నడవలేని వారు రెండొందలిచ్చి టిక్కెట్లు కొనుక్కోవచ్చు" మైకులో చెప్పాడు.

అందరూ చకచక టికెట్ తీసుకున్నారు. రెండు నిముషాలలో పది డొక్కుబస్సులొచ్చాయి. అందరితో పాటు ఎక్కారు వెంకట్రావు దంపతులు. వెంకట్రావు ముఖం జిడ్డు కారుతుండటం చూసి "ట్రాన్స్ పోర్టు ఫ్రీ అన్నారు తప్ప బస్సుల్లో తీసుకెళ్తామని చెప్పలేదండి. పాపం మనం నడవలేమంటే వారేం చేస్తారు పాపం?" ఓదార్చింది సుందరి.

డమడమకొట్టుకుంటూ నలభై కిలోమీటర్ల ప్రయాణానికి మూడు గంటల పాటు ప్రయాణించాయి బస్సులు. "దీనికి బదులు నడిచొచ్చినా ముందే చేరుండేవాళ్ళం. నడుములు కదలి పోయాయి" మూలిగాడు వెంకట్రావు.

కోణంగిరావు నవ్వి "అంత తక్కువ సమయంలో ఈ మాత్రం బస్సును ఎరేంజ్ చెయ్యడానికి తల ప్రాణం తోక కొచ్చింది. ఏదో పరమేశ్వర కృపవలన అవైనా దొరికాయి" అన్నాడు.

ఫోన్‌చేసిన రెండు నిముషాలకే పది బస్సులు రావడంబట్టి అంతకు ముందే ఆ బస్సులను కొంచెం దూరంగా ఏదో ఒక సందులో ఉంచి ఉంటారన్న అనుమానం కలిగించింది వెంకట్రావులో.

అందరూ మూలుగుతూ తిట్టుకుంటూ దిగారు.

కోణంగిరావు, అతని అనుచరులు అటు ఇటు తిరుగుతూ ఎవరు ఎక్కడెక్కడ విహరించవచ్చో, ఏం చెయ్యవచ్చో వివరంగా చెబుతున్నాడు. దూరంగా పదిమంది వంట వాళ్ళు గోచీలు బిగగట్టి గాడి పొయ్యిల మీద పెద్ద పెద్ద గిన్నెలతో వంటలు తయారు చేస్తున్నారు. ఆ ఘుమాయింపునకు అందరి పేగులూ ఆర్తనాదాలు చేశాయి.

కోణంగిరావు మైకు అందుకుని "శివభక్తులారా వనభోజన ప్రియులారా ఇదే యాదగిరి నరసింహ అభయారణ్యం. ఈ అభయారణ్యంలో తోడేళ్ళు, అడవి పందులు, గుంటనక్కలు విహరిస్తుంటాయి. కనుక మనలను భోజనం చేసే అవకాశం వాటికి వ్వద్దు. అందరూ ఇక్కడిక్కడే గుంపులు గుంపులుగా విహారం చెయ్యండి. ప్రకృతి అందాలను తిలకించండి. మరుగవుతున్న మన సనాతన సంప్రదాయాలను పునరుద్ధరించడమే మా ఆశయం. ధనాశ లేదు. మానవసేవే మాధవసేవ" అన్నాడు.

"పొద్దుట్నించి కాఫీ చుక్క కడుపులో పడలేదు. ముందు కాఫీ ఇప్పించండి" అరిచిందో ముసలమ్మ.

కోణంగిరావు నవ్వి "మన తదుపరి కార్యక్రమం అదే. అందరూ వరుసగా కూర్చోండి. కాఫీ వితరణ జరుగుతుంది. కాఫీ మాత్రం పూర్తి ఉచితం. ఎన్నిసార్లైనా సరే" ప్రకటించాడు.

అందరూ ఆనందంగా కూర్చున్నారు. నలుగురు కార్యకర్తలు పెద్ద సత్తు కొమ్ముచెంబుల్లో పొగలు కక్కుతున్న కాఫీ తెచ్చారు.

"భక్తులారా అందరూ తమ తమ దోసిళ్లను పట్టండి. కాఫీ పోస్తారు" ప్రకటించాడు కోణంగిరావు. అందరూ షాకయ్యారు. "ఆఁ మరుగుతున్న కాఫీని దోసిళ్ళతో ఎలా తాగుతారండీ? గ్లాసులో ఇవ్వండి" అరిచాడు వెంకట్రావు.

"అయ్యలారా అమ్మలారా అలాగే! మానవసేవే మాధవ సేవ. గ్లాసుల్లో తాగాలనుకునేవారు గ్లాసులు కొనుక్కోవాలి. ఎందుకంటే కాఫీ మేము తయారు చెయ్యగలం కానీ గ్లాసులను మేం తయారు చెయ్యలేం కదా! గ్లాసులు అడిగేవారు ఎవరైనా ఉంటారేమోనన్న అనుమానంతో కొన్ని గ్లాసులే తెప్పించాం. గ్లాసు కేవలం పది రూపాయలు మాత్రమే. కొన్నే ఉన్నాయి" ప్రశాంతంగా మైకులో ప్రకటించాడు కోణంగిరావు.

దాంతో అందరూ గబగబ డిస్పోజబుల్ గ్లాసుల కోసం ఎగబడ్డారు. పది నిముషాల్లో ఐదొందల గ్లాసులు అమ్ముడుపోయాయి. మసిలిపోతున్న కాఫీ తాగడానికి గంటపట్టింది అందరికీ. ఉచితకాఫీ వితరణ కార్యక్రమం అయిపోయింది.

తరువాత పిల్లలు ఆడుకున్నారు. పెద్దలు అటు ఇటు తిరుగుతూ మగవారు రాజకీయల గురించి, స్త్రీలు టీవీ సీరియల్స్ గురించి ముచ్చట్లాడుకున్నారు. ఒంటి గంటైంది.

అందరూ భోజనాలకు రావాలని ప్రకటించాడు కోణంగిరావు. బిలబిలమంటూ వచ్చారంతా. ఘుమఘుమలాడుతున్న వంటకాలకు అప్పటికే అందరి పేగులు తెల్లవారు ఝామున కోళ్ళలా అరుస్తున్నాయి.

"అందరూ వరుసగా కూర్చోండి. మీ ముందు నేలను శుభ్రం చేసుకోండి. పురుగూపుట్రా ఉంటాయి. పది రూపాయలకే ఇరవై రకాల పదార్థాలతో భోజనాలు. లాభాపేక్ష ఏ మాత్రం లేదు. సంస్కృతీ పరిరక్షణే ధ్యేయం. అందరూ నేలమీద నీళ్ళు చల్లుకోండి, వడ్డన మొదలౌతుంది" ఉత్సాహంగా మైకులో ప్రకటించాడు కోణంగిరావు.

"ఆఁ అంటే నేలమీద వడ్డిస్తారా ఏంటి? నేల మీద ఎలాతినాలిట?"కోపంగా అరిచింది సుందరి.

"అమ్మా నేల మనకు తల్లివంటిది. నేల మీద పుడతాం. నేలలో కలిసిపోతాం. సకలజీవరాశులకు నిలయం నేల, నేలను తేలికగా తీసిపారెయ్యొద్దు. మన ప్రాచీనులు నేల మీదే తినేవారు. ఈ నేల కోసమే యుద్ధాలు జరిగాయి. "ఈ నేల బంగరు నేల' అని కవులు పాటలు రాశారు" నవ్వుతూ అన్నాడు కోణంగిరావు.

"నేల మీద తినడం మాకు అలవాటులేదు.

"అయ్యలారా అమ్మలారా అలాగే మానవ సేవే మాధవ సేవ. గ్లాసుల్లో తాగాలనుకునే వారు గ్లాసులు కొనుక్కోవాలి. ఎందుకంటే కాఫీ మేము తయారు చెయ్యగలం కానీ గ్లాసులను మేం తయారు చెయ్యలేం కదా! గ్లాసులు అడిగేవారు ఎవరైనా ఉంటారేమోనన్న అనుమానంతో కొన్ని గ్లాసులే తెప్పించాం. గ్లాసు కేవలం పదిరూపాయలు మాత్రమే. కొన్నే ఉన్నాయి"

ఆకులు వెయ్యండి'' అన్నాడొకాయన ఆకలితో మండిపడుతూ.

''సరే నేల మీద తినలేనివారు కొందరైనా ఉంటారని, ఎందుకైనా మంచిదని వస్తూవస్తూ కొన్ని అరిటాకులు తెచ్చాం. ఆకు కావలసిన వారు వంద రూపాయలిచ్చి ఆకు కొనుక్కోవచ్చు'' చెప్పాడు కోణంగిరావు.

''ఆఁ ఆకు వంద రూపాయలా?'' లబలబలా డిందో ప్రౌఢ.

''అమ్మా ఈ దుర్గమారణ్యంలో వేపాకులు, చింతాకులు తప్ప మరే ఆకులూ లేవు. అరిటాకు వంద రూపాయలంటే చౌక అనుకోవాలి. అవి కూడా కొన్నే ఉన్నాయి'' నవ్వుతూ అన్నాడు కోణంగిరావు.

దాంతో శవం మీదికి లంఘించిన నక్కల్లా శివభక్తులందరూ ఆకుల మీదికి లంఘించారు. కొన్నే ఉన్నాయని కోణంగిరావు ప్రకటించినా ఐదొందల మందికీ తలా ఒక ఆకు లభించింది.

''ఎంత మోసం ఎంత దారుణం'' అని కొందరు గుసగుసలాడినా కోణంగి రావు అవేం పట్టించుకోలేదు.

భోజనాలయ్యే సరికి నాలుగు గంట లైంది.

మైకందుకున్నాడు కోణంగి రావు ''అతిథులందరికీ వందనాలు. గత నెలరోజులుగా మేము నిర్వహిస్తున్న వనభోజనకార్యక్రమం విజ యవంతమైంది. ప్రతి సంవత్సరమూ కార్తీక మాసం నెల రోజులూ మేము పురాతన సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించే మా లక్ష్యంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహి స్తుంటాం. దయచేసి అందరూ బస్సులెక్కండి. ఎవ రిసీట్లలో వారు కూర్చోండి'' ప్రకటించాడు.

అందరూ సర్దుకునే సరికి ఐదు గంటలైంది. విచి త్రంగా వచ్చేటపుడు నలభై కిలో మీటర్ల దూరానికి మూడు గంటలపాటు ప్రయాణించిన బస్సులు వెళ్లే టపుడు మాత్రం వాయువేగమనోవేగాలతో ప్రయా ణించి అరగంటలో ఆంజనేయస్వామి ఆలయాన్ని చేరాయి.

దాంతో ఉదయం కావాలనే ఆలస్యం చెయ్యడా నికి ఓ ప్లాన్ ప్రకారమే బస్సులను నెమ్మదిగా నడి పించారని కొంతమంది బుద్ధిశీలురకర్థమైంది.

''ఇవాళ వాడి సంపాదన లక్షా డెబ్భై అయిదువే లకు పై మాటే. ఉచితం ఉచితం అంటూ ఎంత సొమ్ము గుంజాడో చూడు'' ఇంటికి రాగానే పళ్ళు పటపట కొరికాడు వెంకట్రావు.

★

## నాకెవరూ పోటీకాదు

చాలామంది 'ధూమ్'లో నటించావు కదా, మరి ధూమ్-2లో ఎందుకు నటించడం లేదు అని అడుగుతున్నారు. అదేం ప్రశ్నో నాకర్థం కాలేదు. ధూమ్‌కూ, దాని సీక్వెన్స్‌కూ సంబంధమే లేదు. అది డిఫరెంట్ స్టోరీ. ఐశ్వర్య, బిపాషలు నటిస్తు న్నారు. మరి నేను కూడా ఐశ్వర్య 'ధూమ్' లో నటించలేదు కదా అని అడిగితే ఏం చెబుతారు. 'గరం మసాలా', 'క్యోం కీ..' సినిమాల్లో నా పాత్రలు నిడివి తక్కువైపో గానే రిమ్మీ ఎందుకు డమ్మీ పాత్రల్లో నటి స్తోంది అనేవాళ్ళను చూస్తే నాకు చిరాకు పుడుతోంది అంటోంది అందగత్తెనని మురిసిపోతూ కనిపించే రిమ్మీసేన్. ఒరిజిన ల్‌గా అందగత్తె కూడాను. అయితే నాకె వరో పోటీకాదు. కొందరు అమీషా, కరీనా లను నాకు పోటీ అని చెప్పుకుంటున్నారు. నాకు నేనే పోటీ అంటూ తన గురించి తాను అందరికీ చెప్పుకుంటోంది. బట్టలు కురుచయి వేసుకున్నంత మాత్రాన సెక్సీగా కనిపిస్తున్నావంటే ఎలా? అయినా పాత్రను బట్టి వేషం వుండాలి కదా అంటూ ఎక్స్‌పోజింగ్ విషయాన్ని దాటవేస్తోంది. ఏదైనా రిమ్మీకే సాధ్యం కదూ!

